# ప్రాజెక్టులు పూర్తి చేసి ప్రజల రుణం తీర్చుకుంటా

- ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

చండూరు, నవంబర్ 19 : అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా తనకు మరో మారు అవకాశం ఇస్తే మునుగోడు నియోజకవర్గం లోని సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసి ప్రజల రుణం తీర్చుకుంటానని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ఆదివారం చండూరు మండలంలోని బోడంగిపర్తి, తాస్కానిగూడెం, శిర్ధపల్లి, పడమటితాళ్ల, కోటయ్యగూడెం, ఉడతలపల్లి, గుండ్రపల్లి, చొప్పరవారిగూడెం, కస్తాల, బంగారిగడ్డ, పుల్లెంల గ్రామాల్లో ఆయన బీఆర్ఎస్ నాయకురాలు పాల్వాయి స్రవంతితో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు డప్పు చప్పుళ్లు, కోలాటాలు, బతుకమ్మలు, బోనాలతో మహిళలు ఘన స్వాగతం పలికారు. తాస్కానిగూడెం రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 2014లో తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాతే మునుగోడు నియోజకవర్గం అభివృద్ధి ప్రారంభమైందన్నారు. 2018లో నియోజకవర్గ ప్రజలకు మాయ మాటలు చెప్పి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గెలుపొందడంతో అభివృద్ధి ఆగిపోయిందన్నారు. ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలిచిన తర్వాత నియోజకవర్గంలో మొత్తం రూ. 570 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టానని, అవి ప్రస్తుతం కూడా కొనసాగుతున్నాయని చెప్పారు. మునుగోడు నియోజకవర్గ అభివృద్ధిని కొనసాగించేందుకు బీఆర్ఎస్ పార్టీని గెలిపించాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు గడపగడపకూ చేరాలంటే ప్రజలందరూ కారు గుర్తుకు ఓటేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.



ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, పక్కన పాల్వాయి స్రవంతి

## ప్రజల పక్షాన నిలబడేది బీఆర్ఎస్

- ఆ పార్టీ రాష్ట్ర నాయకురాలు పాల్వాయి స్రవంతి

బడుగు, బలహీన వర్గాల పక్షాన నిలబడేది బీఆర్ఎస్ పార్టీ మాత్రమేనని, అందుకే తాను బీఆర్ఎస్‌లో చేరినట్లు ఆ పార్టీ రాష్ట్ర నాయకురాలు పాల్వాయి స్రవంతి తెలిపారు. సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలను అందిస్తూ వారికి అండగా నిలుస్తుందని, అందుకే ప్రజలంతా బీఆర్ఎస్‌ను గెలిపించాలని పిలుపునిచ్చారు. తనకు తాను ఓటు వేసుకోలేని కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఏ మొహం పెట్టుకొని ప్రజలను ఓట్లు అడుగుతున్నాడని ప్రశ్నించారు. మునుగుడు నియోజకవర్గం అంటే తనకు ప్రాణమంటున్న రాజగోపాల్ మరి ఇక్కడ ఓటు ఎందుకు నమోదు చేసుకోలేదో ప్రజలు నిలదీయాలని సూచించారు. గత ఎన్నికల్లో ఆయనను నమ్మి గెలిపిస్తే 18 వేల రూపాయల కాంట్రాక్టుల కోసం బీజేపీకి అమ్ముడు పోయాడని, ఇప్పుడు గెలిపిస్తే మళ్లీ అమ్ముడు పోతాడని ఎద్దేవా చేశారు. అక్రమంగా సంపాదించిన డబ్బులతో రాజకీయాలను భ్రష్టుపట్టించాడని విమర్శించారు. ఏరోజు ఏ పార్టీలో ఉంటాడో తెలియని వ్యక్తిని నమ్మి మోస పోవద్దని ప్రజలకు సూచించారు. మునుగోడు నియోజకవర్గం అభివృద్ధి కోసం కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఇక నుంచి అన్న ప్రభాకర్‌రెడ్డితో పాటు చెల్లిలిగా తానూ నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ పల్లె కల్యాణీరవికుమార్, జడ్పీటీసీ కర్నాటి వెంకటేశం, బీఆర్ఎస్ కేవీ జిల్లా అధ్యక్షుడు గుర్రం వెంకట్‌రెడ్డి, పార్టీ మండలాధ్యక్షుడు బొమ్మరబోయిన వెంకన్న, సర్పంచులు చొప్పరి అనూరాధా వెంకన్న, మెండు ద్రౌపతమ్మా వెంకట్‌రెడ్డి, ప్లలె వెంకటయ్య, ఎంపీటీసీలు కావలి మంగమ్మ ప్రసాద్, నాయకులు అనిల్‌రావు, మధుసూదన్ రావు, పెద్దగోని వెంకన్న, బొడ్డు సతీశ్, వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.



మర్రిగూడలో బీఆర్ఎస్ అభ్యర్థి ప్రభాకర్‌రెడ్డిని గెలిపించాలని ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



గట్టుప్పల్ : బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కూసుకుంట్లకు మద్దతుగా అంతంపేటలో ప్రచారం చేస్తున్న నాయకులు



నాంపల్లి : దేవత్‌పల్లిలో ఎమ్మెల్యే కూసుకుంట్లకు మద్దతుగా ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

## బీఆర్ఎస్‌లో పలువురి చేరిక

గట్టుప్పల్ : మండల కేంద్రానికి చెందిన బీజేపీ నాయకుడు, మాజీ ఉపసర్పంచ్ గంజి రాములు, గ్రామశాఖ మాజీ అధ్యక్షుడు గంజి కృష్ణయ్య, చేనేత సంఘం మాజీ అధ్యక్షుడు కర్నాటి శ్రీనివాస్, చెన్న సురేశ్, దొర్నాల రమేశ్‌తో పాటు పలువురు నాయకులు జడ్పీటీసీ కర్నాటి వెంకటేశం ఆధ్వర్యంలో ఆదివారం ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గంలో గులాబీ జెండా ఎగురవేసేందుకు పార్టీ కార్యకర్తలు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు అవ్వారి గీతాశ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు బొడిగె వెంకటేశ్, గ్రామ శాఖ అధ్యక్షుడు బండారు చంద్రయ్య పాల్గొన్నారు.

## టీడీపీ దేవరకొండ ఇన్‌చార్జి విజయ్‌నాయక్ రాజీనామా

- బీఆర్ఎస్‌లో చేరనున్నట్లు వెల్లడి

చండూరు, నవంబర్ 19 : టీడీపీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసి బీఆర్ఎస్‌లో చేరాలని నిర్ణయించుకున్నట్లు టీడీపీ దేవరకొండ నియోజకవర్గ ఇన్‌చార్జి, మర్రిగూడ మండల కేంద్రానికి చెందిన ఆంగోత్ విజయ్‌నాయక్ తెలిపారు. ఆదివారం చండూరులో విలేకరులతో మాట్లాడారు. పార్టీ అధిష్టానం తెలంగాణలో పోటీ చేయకుండా దొంగలకు మద్దతు ఇస్తుండడం నచ్చక పార్టీ పదవికి రాజీనామా చేశానన్నారు. మా తండాలో మా రాజ్యం తెచ్చిన సీఎం కేసీఆర్‌కు అండగా నిలువాలని నిర్ణయించుకున్నట్లు చెప్పారు. బీఆర్ఎస్ పాలనలోనే గిరిజనులకు సముచిత న్యాయం జరుగుతున్నదని, గిరిజనుల ఆత్మగౌరవాన్ని కాపాడిన వ్యక్తి సీఎం కేసీఆర్ అని, అందుకే బీఆర్ఎస్‌లో చేరనున్నట్లు వెల్లడించారు.



మునుగోడులో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే కూసుకుంట్ల సతీమణి అరుణ

# అభివృద్ధిని కొనసాగించేందుకు సహకరించాలి

- ఎమ్మెల్యే కూసుకుంట్ల సతీమణి అరుణ

మునుగోడు, నవంబర్19 : సీఎం కేసీఆర్ సారథ్యంలో మునుగోడు నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని, రాబోయే ఎన్నికల్లో ప్రజలంతా కారు గుర్తుకు ఓటేసి ఎమ్మెగా కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని గెలిపించి అభివృద్ధిని కొనసాగించేందుకు సహకరించాలని ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి సతీమణి కూసుకుంట్ల అరుణ కోరారు. ఆదివారం మండల కేంద్రంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సంక్షేమం, అభివృద్ధి కోసం బీఆర్ఎస్ పార్టీకి మళ్లీ పట్టం కట్టాలన్నారు. ఆమె వెంట ఎమ్మెల్యే కుమార్తె రమ్య, కోడలు శ్రవంతి, బండ అనితా, ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్, బీఆర్ఎస్ మండలాధక్షుడు బండ పురుశోత్తంరెడ్డి, నాయకులు పాల్వాయి గోవర్ధన్‌రెడ్డి, ఈద శరత్‌బాబు, పాలకూరి నరిసింహాగౌడ్, మిర్యాల మధకర్, ఎడవల్లి సురేశ్, రావిరాల కుమారస్వామి, వట్టికోటి నర్సింహ, పాలకూరి ఆశోక్, బీసం మల్లేశ్, యాసరాణి దినేశ్, సైదులు, లింగస్వామి, కార్యకర్తలు పాల్గొన్నారు.


**FORMAT C-1**

**Declaration about criminal cases**

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP(Civil) No. 536 of 2011 (Public Interest Foundation &Ors. Vs. Union of India &Anr.)

Name and address of Candidate : **Chirumarthy Lingaiah**
**H.No.5-97, Brahmana Vellemla (V), Narketpally (M) Nalgonda Dist.**

Name of political party : **BHARAT RASHTRA SAMITHI**

Name of Election : **GENERAL ELECTIONS TO TELANGANA LEGISLATIVE ASSEMBLY-2023**

Name of the Constituency : **95-NAKREKAL (SC)**

**1. Chirumarthy Lingaiah** a candidate for the Above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

**(A) Pending Criminal Cases**

| Sl. No. | Name of Court | Case No. and dated | Status of Cases(s) | Section(s) of Acts concerned and brief description of offence(s) |
|---|---|---|---|---|
| 1. | CC No:43 of 2014 on the file of Judl.Magistrate of First Class at Nakrekal (Writ petition has been filed for quashing the proceedings before Hon'ble High Court, Hon'ble High Court granted stay of all proceedings in the case vide CRLP No:2758/2018 | FIR No:115/2013 of Police Station Kattangoor | Pending | 188 IPC, 127(a) of People's Representation Act 1950 In view of Gram Panchayat elections, Government have promulgated orders as per Section 30 police Act-1861 not to conduct any rally, meeting or conference for 24 hours without prior permission of Govt. on 24.07.2013, In disobedience of said promulgated order, meeting was conducted on 24.07.2013 at 19.20 hrs at Kalmera village with 100 people attended and another meeting was conducted on the same day at 20.00 hrs at Parada with 200 peoples in which SriChirumurthy Lingaiah has attended |

**(B) Details about cases of conviction for criminal offences**

| Sl. No. | Name of Court & dates of orders | Description of offence (s) and Punishment imposed | Maximum punishment imposed |
|---|---|---|---|
| 1. | CC.No:79 of 2018 Spl.Sessions Judge for Trail of Criminal cases relating to Elected MPs and MLAs of the State of Telangana, Hyderabad conviction orders, dated: 05.03.2021 | U/s. 143,147,448,290 IPC read with Sec.149 IPC Chirumathy Lingaiah(A4), Komatireddy Venkata Reddy(A-1) and 17 others formed unlawful assembly and criminally trespassed into the newly constructed RDO Building at Ramagiri, Nalgonda by opened the said building due to political gain on 10.08.2015 at 12.20hrs at New RDO Office, Nalgonda Imposed to pay a fine of Rs. 4,200/- | Imposed to pay Rs. 4200/- as fine |

Sd/- **CHIRUMARTHY LINGAIAH**
95-Nakrekal (SC)